క్లుప్తంగా

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు




గాయపడ్డ లక్ష్మీనర్సయ్య, శ్యామ్

వెంకటాపురం(కె): రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని ఒంటిమామిడి గ్రామ సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చొక్కాల గ్రామానికి చెందిన లక్ష్మీనర్సయ్య టీవీఎస్ ఎక్సెల్ పై వెంకటాపురం నుంచి వాజేడు మండలం వైపునకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో వాజేడు మండలం నుంచి వెంకటాపురం మండలానికి చెరుకూరి గ్రామానికి చెందిన యాలం శ్యామ్ ద్విచక్ర వాహనంపై వెంకటాపురం మండల కేంద్రానికి వస్తుండగా ఒంటిమామిడి గ్రామ సమీపంలో రెండు వాహనాలు ఢీ కొనడంతో ఇరువురికి తలలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన గ్రామస్తులు 108కు సమాచారం ఇవ్వటంతో గాయాల పాలైన ఇరువురిని వెంకటాపురం వైద్యశాలకు తరలించి చికిత్స నిర్వహించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో భద్రాచలం వైద్యశాలకు తరలించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



పరకాల : పద్మశాలీ పరకాల సంఘం కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. పద్మశాలీ భవన ప్రాంగణంలో నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భక్త మార్కండేయ సేవా సొసైటీ, పోపా అధ్యక్షుడు డాక్టర్ పి.రాజేశ్వరప్రసాద్ హాజరయ్యారు. కుల అభివృద్ధిలో ప్రతి ఒక్కరి సేవా, సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం పరకాల అధ్యక్షుడు బాసాని దయాకర్, సంఘం నాయకులు దుంపేటి నాగరాజు, రాచర్ల వెంకటేశ్వర్లు, రాచర్ల అశోక్, శ్రీనివాస్, క్యాతం సమ్మయ్య, దార్న కుమారస్వామి, సాయి బ్రదర్స్, రమేశ్, రఘు, రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



నల్లబెల్లి: నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని స్థానిక రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రతినిధులు సోమవారం ఘనంగా సన్మానించారు. మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ శాశ్వత రాజ పోషకుడు తాటిపల్లి రవీందర్, ఆలయ కమిటీ ప్రతినిధులు మురికి మనోహర్, మురికి రవీందర్, గంగిశెట్టి నాగభూషన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు పెంతల కొంరారెడ్డి, నల్లబెల్లి అధ్యక్షుడు బత్తిని మహేశ్, నాయకులు ఆంగోత్ పూల్‌సింగ్, సట్ల రామకృష్ణ తదితరులు ఎమ్మెల్యేను శాలువాలు కప్పి సన్మానించారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్

నర్సంపేట రూరల్ : గురిజాల కాకతీయ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా గోడిశాల శ్రీనివాస్‌గౌడ్‌ను సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షుడు గోడిశాల సదానందం తెలిపారు. ఉపాధ్యక్షుడుగా మడిపెద్ది రాజు, కార్యదర్శిగా పత్తిరి రాజు, సహాయ కార్యదర్శిగా సున్నపు శ్రీనులను ఎన్నుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గోడిశాల శ్రీనివాస్ మాట్లాడారు. అధ్యక్షుడిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆటోడ్రైవర్ల అభివృద్ధికి, సంక్షేమానికి పాటుపడతానని చెప్పారు. సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటానని తెలిపారు.

టేకుమట్లలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



కాటారం: ఎస్పీకి శుభాకాంక్షలు తెలుపుతున్న సీఐ రంజిత్‌రావు



మహదేవపూర్‌లో..



నూతన సంవత్సర వేడుకలు

కాటారం: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం యువత, మహిళలు, ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. గడిచిన సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐలు రంజిత్‌కుమార్, కిరణ్, ఎస్సైలు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీఆనందధర్మ శాస్త అయ్యప్ప స్వామి ఆలయం, శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాలు సందడిగా మారాయి. సీఐ రంజిత్‌రావు జిల్లా ఎస్పీ కిరణ్‌ఖారేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ఎస్సైలు అభినవ్, ప్రసాద్, రాజ్‌కుమార్, సుధాకర్, లక్ష్మణ్‌రావు, నరేశ్, యువత పాల్గొన్నారు.

అంబరాన్నంటిన న్యూయర్ వేడుకలు

మల్హర్: మండల వ్యాప్తంగా 2024 న్యూయర్ వేడుకలు అంబరాన్నంటాయి. చిన్నాపెద్ద తేడాలేకుండా వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అర్ధరాత్రి దాటాక కేకులు కేట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. సోమవారం తెల్లవారు జామున ఇంటి ఎదుట మహిళలు, యువతులు ముగ్గులు వేశారు. అలాగే ఒకరికొకరు పలకరించుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. చర్చిల్లో క్రైస్తవులు పార్థనలు చేశారు.

మొగుళ్లపల్లిలో..

మొగుళ్లపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో న్యూఇయర్ వేడుకలను యువతీ యువకులు ఘనంగా నిర్వహించున్నారు. పాత సంవత్సరానికి గుడ్‌బై చెప్తుతూ.. కొత్త సంవత్సరానికి ఆనందోత్సాహంతో స్వాగతం పలికారు. మండలంలోని



కాటారం: సంబురాలు నిర్వహించుకుంటున్న డీఎస్పీ, సీఐ, ఎస్సైలు

పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద యువకులు కేక్‌లు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఇంటి ముందు న్యూఇయర్ అని ముగ్గులు వేసి స్వాగతం పలికారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఎస్సై శ్రీధర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

మాహాముత్తారం: మండల వ్యాప్తంగా 2024 నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నాపెద్ద తేడాలేకుండా వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అర్ధరాత్రి దాటాక కేకులు కేట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. సోమవారం తెల్లవారు జామున ఇంటి ఎదుట మహిళలు, యువతులు ముగ్గులు వేశారు. అలాగే ఒకరికొకరు పలకరించుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నూతన సంవత్సరం పురష్కరించుకోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. చర్చిలల్లో క్రై స్తవులు పార్థనలు చేశారు.

మహదేవపూర్: మండలంలోని రాపల్లికోట, బేగ్లూర్ గ్రామల్లోని చర్చిల్లో నూతన సంవత్సర వేడుకలు పాస్టర్లు జోసఫ్‌ప్రకాశ్, సురేష్, ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు, చర్చికి వచ్చినవ క్రైస్తవులకు నూతన వాగ్దాన వర్తమానం అందించారు. దేశ, రాష్ట్ర ప్రజలందరి సంక్షేమం కోరకు ప్రార్థనలు చేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

టేకుమట్ల: మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం మహిళలు ఇంటి ముంగిళ్లలో రంగులతో రంగవళ్లులను వేసి, కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు.

ములుగు: నూతన సంవత్సర వేడుకలను జిల్లా ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుంచి గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు వేసిన రంగవల్లులు వేసి ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ములుగు మండల ప్రేమ్ నగర్ సమీపంలోని గట్టమ్మాలయంలో, సాయ బాబాఆలయం, రామాలయం, శివాలయంలో స్థానికులు పూజలు చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మర్రి



మాహాముత్తారం: కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు



టేకుమట్లలో ముగ్గులు వేస్తున్న మహిళలు

రాజు యాదవ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడి శెట్టికోటి, మంత్రి సీతక్క పీఆర్‌వో బొమ్మకంటి రమేష్ డీఎస్పీ రవీందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సీఐ కార్యాలయంలో..

జిల్లా కేంద్రంలోని సీఐ కార్యాలయంలో న్యూఇయర్ సందర్భంగా దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో సీఐ రంజిత్ కుమార్, ఎస్సై వెంకటేశ్వర్లు, సెకండ్ ఎస్సై రామకృష్ణలను మర్యాద పూర్వకంగా కలిసి కేక్ కట్ చేయించారు. అనంతరం వారికి కేక్‌ను తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. జన్ను రవి మాదిగ, నద్దునూరి రమేష్ మాదిగ, బోడ రఘు, ఓరుగంటి అనిల్, కోయిల రాంబాబుతో పాటు తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న నాయకులు

ఏటూరునాగారం: మండల కేంద్రానికి చెందిన మల్యాల అనిల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో విరాళాలను సేకరించారు. ఈ మేరకు వచ్చిన రూ.56వేల నగదును సోమవారం బాధిత కుటుంబానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ పాషా, బీఆర్ఎస్ నాయకుడు కూసూరు అశోక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటమట రఘు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఏటూరునాగారం గ్రామానికి చెందిన మల్యాల అనిల్ కొన్ని రోజుల క్రితం రోడ్ ప్రమాదంలో మరణించడం బాధాకరం అన్నారు. ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సేవలు అభినందనీయమని కొనియాడారు. సయ్యద్ వహీద్, మెరుగు హరీష్, ఎండీ ఖాజా పాషా, విజయ భాస్కర్, కొయ్యల సతీష్, కునూర్ మహేష్, సులేమాన్, నాగవత్ కిరణ్, అజమత్, అలీ, ఫరూక్, సర్వ సాయి, మెరుగు రఘు, ఎండీ పాషా, చామర్తి కిషోర్, నర్సయ్య, గోపాల్, వెంకన్న పాల్గొన్నారు.

నియామకం



నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

పరకాల : పరకాలకు చెందిన తాళ్లపల్లి రాజును జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడిగా నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పూజారి సాంబయ్య తెలిపారు. నియామక పత్రాన్ని సోమవారం రాజుకు అందజేశారు. బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, సబ్సిడీ ఋణాలు, జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్స్ అమలు మొదలైన అంశాలపైనా బీసీలను చైతన్య పరిచే క్రమంలో వారి సేవలను గుర్తించి బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడుగా నియామకం చేసినట్లు సాంబయ్య తెలిపారు. జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవితో పాటు బొచ్చు భాస్కర్ ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

మొగుళ్లపల్లి: వికసిత భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా మండలంలోని గుడిపహడ్, ఎల్లారెడ్డిపల్లి గ్రామాల్లో సోమవారం డిజిటల్ వీడియో ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ ధర్మారాజు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధికల్పన కోసం కేంద్ర ప్రభుత్వం అనేక రకాలైన రుణాలను అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు వైద్యసిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

అయ్యప్ప పంచలోహ విగ్రహం బహూకరణ

శాయంపేట : మండల కేంద్రంలోని పురాతన మత్స్యగిరి స్వామి దేవాలయానికి జిన్నా ప్రతాప్ సేనా రెడ్డి కూతురు మాజీ ఎంపీపీ చింతల శ్వేత శ్రీనివాస్ రెడ్డి దంపతులు అయ్యప్ప పంచలోహ విగ్రహాన్ని బహూకరించారు. ఆలయ అర్చకులు అరుట్ల కృష్ణమాచార్యులు అయ్యప్ప విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం అయ్యప్ప విగ్రహాన్ని ఆదివారం రాత్రి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంపై పూలతో అలంకరించి గ్రామ పురవీధుల గుండా ఊరేగిస్తూ నగర సంకీర్తన చేశారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం జిన్నా ప్రతాప్ సేనా రెడ్డి ఇంట్లో అయ్యప్ప మాలధారణ స్వాములకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సామల భిక్షపతి, అయ్యప్ప స్వాములు పసునూటి భిక్షపతి, వలుపదాసు చంద్రమౌళి,



అయ్యప్ప నగరసంకీర్తన చేస్తున్న స్వాములు

సామల రవీందర్, దిడ్డి రమేష్, ఉప్పునూతల ప్రసాద్, బాసాని మల్లికార్జున్, నామని శివశంకర్, గట్టు కిషన్, మార్త సుమన్, గోరంటల ప్రశాంత్, కొప్పుల శ్రీధర్ రెడ్డి, బొల్లపెల్లి సదానందం, ప్రదీప్, ప్రవీణ్, విశాల్, బాలకృష్ణ, వంశీకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతల శోభాయాత్ర



గోవిందరావుపేట: రాముడి అక్షింతల శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



ఏటూరునాగారం: అక్షింతలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

గోవిందరావుపేట: శ్రీహనుమాన్ సేవ సమితి చల్వాయి ఆధ్వర్యంలో అయోధ్య రాముడి అక్షింతలకు సోమవారం మండల కేంద్రలోని చల్వాయి గ్రామంలో అంగరంగ వైభవంగా సన్నాయి చప్పులతో, భజన భక్తి పాటలతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు చాలా ఉత్సహంతో పాల్గొన్నారు. గోవిందరావుపేట రామాలయం నుంచి నేరుగా చల్వాయి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్న అయోధ్య రాముడి అక్షింతలకు శ్రీ హనుమాన్ సేవ సమితి చల్వాయి ఆధ్వర్యంలో వేద పండితులు గోవర్ధన కిరణ్ చార్యులు, సలేంద్ర రాజేంద్ర చారిలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ హనుమాన్ సేవ సమితి అధ్యక్షుడు మూల కుమార్ మాట్లాడుతూ.. ఐదు వందల ఏళ్లుగా హిందూ ధర్మం మూలన పడిందని, ప్రధాని మోదీ దానిని బయటకు తీసుకువచ్చి హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈసం సమ్మయ్య, సూరపనేని సురేష్, హరిప్రసాద్, సూరపనేని రామకృష్ణ, వీరమాచినేని వెంకటేశ్వరరావు, సలేంద్ర రాజుకు



కాటారం: పూజలు చేస్తున్న నాయకులు, భక్తులు

మార్, సాన్నాయిల భిక్షపతి, రవీందర్, బిజ్జి సురేష్, కిషోర్, ప్రవీణ్, నరాల శ్రీను, రంజీత్, మణికంఠ, మహిళలు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామానికి అయోధ్య రాముడి అక్షింతలను ఆలయ నిర్వాహకులకు ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు సోమవారం వారికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా అక్షింతలను గ్రామంలోని వినాయకుడి ఆలయంలోకి తీసుకెళ్లి భద్రపర్చారు. ఈ అక్షింతలను ప్రతి ఇంటికి చేరేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ చేల లక్ష్మి, ఆడెపు వెంకన్న, నాయకుడు వినయ్, కిషన్, రాజేష్, రాంబాబు, శ్రీనివాస్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

రాముడి అక్షింతలకు ప్రత్యేక పూజలు

కాటారం: అయోధ్య శ్రీరామ మందిర నిర్మాణం సందర్భంగా అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు, రామమందిరం ఫొటో, తీర్థక్షేత్ర కరపత్రాలకు మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. విశ్వ హిందూ పరిషత్ మండల అధ్యక్షుడు జంగా సమ్మయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం చేపట్టారు. అనంతరం పలువురు భక్తులకు అక్షింతలు, కరపత్రాలు, ఫొటోను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 15 వరకు ప్రతి గ్రామంలో పర్యటించి ప్రతి ఇంటికి అక్షింతలు, ఫొటో అందజేస్తామని పేర్కొన్నారు. జనవరి 22న అయోధ్యలో శ్రీబాల రాముడి విగ్రహ పునఃప్రతిష్ఠ జరుగుతుందని ఆ రోజు సాయంత్రం ప్రతి ఇంట్లో కనీసం ఐదు దీపాలు వెలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామ భక్తులు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

అమరవీరుల జిల్లాగా గుర్తించాలి

పరకాల : పరకాలను అమరవీరుల జిల్లాగా ప్రభుత్వం గుర్తించాలంటూ వ్యాపారస్తుల పిలుపు మేరకు స్థానికులు వాడ వాడలో ప్రతి ఇంటి ఎదుట కొత్త సంవత్సరం వేళ పరకాల అమరధామం ముగ్గు వేశారు. పోరాటాల చరిత్ర కలిగిన పరకాల జిల్లాగా ఏర్పాటుకాకపోవడంతో వ్యాపారాలు పూర్తిగా నష్టపోయి.. అభివృద్ధిలో తీరని అన్యాయం జరుగుతుందని ముగ్గులు వేసిన వ్యాపారస్తుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వానికి తమ విన్నపాన్ని తెలిపేందుకు కొత్త సంవత్సరం వేళ ముగ్గును అమరధామంగా వేసినట్లు తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

టేకుమట్ల: మండలంలోని కుందనపల్లి, వెంకట్రావుపల్లి గ్రామాలకు చెందిన చింతల రాజయ్య, గట్టు మధునమ్మ, గుండ మల్లమ్మ, కాసాని రామమ్మ, ఉమ్మనవేని బక్కయ్య, వీరవేని బాలయ్య కుటుంబ సభ్యులను ఎస్సారెస్పీ మాజీ చైర్మన్ ఆకుల రవీందర్ సోమవారం పరామర్శించారు. ఆర్థిక సాయం అందించి, వారి కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు వైనాల రవీందర్, దాసారపు సదానందం, మోతె రాజమౌళి, మాదం కొమురయ్య, ఆడెపు సంపత్, సట్ల కొమురయ్య, నాంపెల్లి వీరేశం, కిరణ్, తోడేటి కుమార్, స్వామిరావు, వెంకటరాజిరెడ్డి, ఆరకొండ రాజయ్య, పుల్యాల గాంధీకిరణ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వ్యసనాలకు బానిసకావొద్దు



గ్రామస్తులతో మాట్లాడుతున్న వాజేడు ఎస్సై వెంకటేశ్వరరావు



మాట్లాడుతున్న పేరూరు ఎస్సై రమేష్

వాజేడు: యువత వ్యసనాలకు బానిసలు కావొద్దని వాజేడు, పేరూరు ఎస్సైలు వెంకటేశ్వరరావు, రమేష్ అన్నారు. మండల పరిధిలోని బొల్లారం, కృష్ణాపురం గ్రామల్లో సోమవారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి ఎస్సైలు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై దృష్టిని కేంద్రీకరించాలన్నారు. పిల్లలను తల్లిదండ్రులు చదివించాలని సూచించారు. గ్రామంలోకి కొత్త వ్యక్తులు, అనుమానితులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఎలాంటి సమస్య ఉన్నా మధ్య వర్తుల ప్రమేయం లేకుండా నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఇతర శాఖలకు చెందిన సమస్యలు ఉన్నా పోలీస్ వారిని సంప్రదిస్తే ఆయా శాఖల సమన్వయంతో సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. గుడుంబా తయారు చేసినా, విక్రయించినా చట్టపరంగా చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

కాటారం: మండల కేంద్రంలోని గారెపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి దాతల సాకారం కొనసాగుతోంది. మండల కేంద్రానికి చెందిన స్వర్ణకారుడు రంగు నరహరి విరాళం సోమవారం రూ.51,116లు నగదు ఆలయ కమిటీకి అందజేశారు. విరాళ దాతను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు కొట్టె శంకరయ్య, గౌరోజు చిన్న రామన్న, చీమల రాజు, తోట వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



దాతను సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు